

మేకగూడలో మొక్క నాటుతున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

## మొక్కలే మానవాళికి జీవనాధారం

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

నందిగామ, ఆగస్టు 8: మొక్కలే మానవాళికి జీవనాధారమని ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మేకగూడ గ్రామంలో గురువారం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, మైక్రోసాఫ్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, మొక్కల పైనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు పద్మారెడ్డి, మేకగూడ మాజీ ఎంపీటీసీ రాజూనాయక్, సంస్థ ప్రతినిధులు శ్రీచందన, చంద్రకాంత్, మధువతి, రాములు, సాయికిరణ్, నాయకులు రాజు, మల్లేశ్, రాజు ముదిరాజ్, నర్సింహ, యాదయ్య, మోహన్ పాల్గొన్నారు.

## చిత్తాపూర్‌కు బస్ సర్వీసును కొనసాగించాలి



నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువకులు

మంచాల, ఆగస్టు 8: మంచాల మండలం చిత్తాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు లు కొనసాగించాలంటూ గురువారం విద్యార్థులు, యువకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు రావుల జంగయ్య మాట్లాడుతూ.. చిత్తాపూర్ గ్రామానికి ఉదయం సమయంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులతోపాటు వివిధ పనుల నిమిత్తం నగరానికి వెళ్లే వారికి నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. ఉదయం ఏడు గంటల సమయంలో గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు భద్రయ్య. రాజు. రమేశ్, రాకేశ్, ఉదయ్ పాల్గొన్నారు.


## పోలీసులపై చర్యలు తీసుకోవాలి




నిరసన తెలుపుతున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఆమనగల్లు, ఆగస్టు 8: జనగాం జిల్లాలో ఇటీవల న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు చేపట్టే వరకు విధుల బహిష్కరణ కొనసాగించనున్నట్లు ఆమనగల్లు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. ఈ దాడికి నిరసనగా ఆమనగల్లు జూనియర్ కోర్టు ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై పోలీసుల దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయస్థానాల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించినట్లు పేర్కొన్నారు. దాడి చేసిన పోలీసులపై శాఖా పరంగా చట్టపరంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, జాయింట్ సెక్రటరీ రామకృష్ణ, ట్రెజరర్ మధు, లైబ్రేరియన్ శేఖర్, న్యాయవాదులు కృష్ణ, మల్లేశ్, గణేశ్, సంతోశ్‌కుమార్, జయంత్‌కుమార్, జగన్‌గౌడ్, శ్రీనివాస్, మురళి, సర్దార్, శేఖర్, తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ హేమ

కొత్తూరు : మున్సిపాలిటీలో అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కొత్తూరు మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్ హేమాదేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఆరో వార్డులో సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో గోపాల్, దర్శన్, మహేశ్, అఖిలేశ్ గౌడ్, కృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

## వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



వ్యాపారులతో సమావేశమైన సీఐ పవన్ కుమార్ రెడ్డి

మొయినాబాద్, ఆగస్ట్ 8; బంగారం వ్యాపారులు అప్రమత్తంగా ఉండి తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మొయినాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని బంగారం వ్యాపారులతో మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారులతో మాట్లాడుతూ తమ దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బంగారం వ్యాపారులు కృష్ణమాచారి, భాస్కరాచారి, రాజు చారి, రాజేశ్‌చారి, రమేశ్‌చారి, సాగర్ చారి, సురేశ్‌చారి, జగదీశ్వర్ చారి పాల్గొన్నారు.

# పరిశుభ్రత అందరి బాధ్యత

**గ్రామాలు, పట్టణాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం**




ఆమనగల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 8: పరిశుభ్రత అందరి బాధ్యతని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. పచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 12వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న, స్థానిక కౌన్సిలర్ చంద్రకళ, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్‌తో కలిసి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నాగబాబు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**కొండకల్ గ్రామంలో..**

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మండల పరిధి కొండకల్ గ్రామంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు మలేరియా, డెంగీ తదితర వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడా ప్రాంగణం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఏపీవో నాగభూషణం, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌టౌన్ : పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్

**తుర్కయాంజాల్ :** స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి గురువారం ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించారు. అదేవిధంగా కుక్కల నియంత్రణ పై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి**

మంచాల : పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని మంచాల మండల ప్రత్యేక అధికారి సుభాషిణి అన్నారు. మంచాల మండలం లోయపెల్లి, ఎల్లమ్మ తండా, బోడకొండ గ్రామాల్లో సీసీ రోడ్లు, నీటి ట్యాంకులు, డంపింగ్‌యార్డు, చెత్త సేకరణ తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాల శంకర్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కొత్తూరు :** వీధి కుక్కలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీలో గురువారం పలు కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపాలిటీలోని 11వ వార్డులో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కుక్క కాటు నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా పశు వైద్యశాల వద్ద శానిటేషన్ ను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య మాట్లాడుతూ నీటి గుంతల్లో మట్టి పోయించాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ మేనేజర్ రాజు వార్డు ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**యాచారం :** మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో గురువారం పారిశుధ్య పరిశుభ్రతపై అధికారులు అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎంల సమక్షంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



మంచాల: బోడకొండలో మొక్కలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి



యాచారంలో ఫీవర్ సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీవో నరేందర్ రెడ్డి



కొత్తూరు మున్సిపాలిటీలోని 11వ వార్డులో ..

**ఆమనగల్లు :** స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వసంత ఆమనగల్లు ప్రభుత్వ దవాఖాన సిబ్బందితో కలిసి పట్టణంలోని గిరిజన వసతి గృహంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ర్యాలీగా వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. పట్టణంలోని వసతి గృహాల్లో శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి పరీక్షిత్ నరేందర్, ఎంపీహెచ్ఈవో తిరుపతిరెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాలి



చేవెళ్ల టౌన్ : చేవెళ్లలో ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

యాచారం, ఆగస్టు 8 : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం మండల ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామన్న హామీలు అమలు చేయాలని అన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, అదేవిధంగా మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ చందూనాయక్, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.కృష్ణ,కె.నరేందర్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

**చేవెళ్లలో పంచాయతీ సిబ్బంది ధర్నా**

చేవెళ్ల టౌన్ : చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విధులు బహిష్కరించి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మొయినాబాద్ మండల నాయకులు ప్రభుదాస్, గ్రామపంచాయతీ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షుడు నరసింహ, మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, షాబాద్ మండల ఉపాధ్యక్షుడు నరసింహ, యాదయ్య, శంకర్‌పల్లి మండల కార్యదర్శి సుజాత, 4 మండలాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్ :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్కరోజు సమ్మెలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేసి పర్యవేక్షణ అధికారి విజయలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి చనిపోయిన వారి దహన సంస్కారాలకు రూ.10000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు అంజయ్య చంద్రయ్య, హంసమ్మ, మల్లయ్య పాల్గొన్నారు.

**మంచాల:** పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పి.కృష్ణ అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మంచాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పర్యవేక్షణ అధికారికి వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

**కడ్తాల్ :** పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పాండు, సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ఒక్క రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా నెరవేర్చలేదని విమర్శించారు. అనంతరం కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితల సహాయార్థం సీఐటీయూ నాయకులు భిక్షాటన చేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల కోశాధికారి లాలయ్య, వెంకటయ్య, రాములు, మైసయ్య, అలివేలు, అనురాధ, సునీత, మంజుల, అనిత పాల్గొన్నారు.

# స్వచ్ఛత జాడెక్కడ...?

**రోడ్ల మీద పారుతున్న మురుగు నీరు**
**పట్టించుకోని ప్రత్యేక అధికారులు**
**మురుగును తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్న కాలనీ వాసులు**

మొయినాబాద్, ఆగస్టు 8: ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తుంది.. కానీ మరోవైపు స్వచ్ఛతకు అధికారులు మంగళం పాడుతున్నారు... రోడ్ల మీద మురుగు నీరు ఏరులై పారుతుంది. దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని గుల్షన్ కాలనీలో మురుగు కాలువలు లేక ఇండ్ల నుంచి నేరుగా రోడ్ల మీద పారుతుంది. దీంతో రోడ్డు బురదమయంగా మారి కనీసం కాలినడక నడవని పరిస్థితి నెలకొందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈగలు, దోమలు విజృంభించే ప్రమాదముందని కాలనీ వాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. కాలనీల్లో మురుగునీటిని తొలగించాలని సంబంధిత అధికారులను స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.





గుల్షన్ కాలనీలో పారుతున్న మురుగు నీరు



టీచర్స్‌కాలనీలో నిలిచిన వర్షపునీరు

## గుంతమయంగా కాలనీలు..

### సీసీరోడ్డు లేక కాలనీవాసుల ఇబ్బందులు

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 8: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని టీచర్స్‌కాలనీ, సీమ్లానగర్‌లో సరైన సీసీరోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. వర్షం కురిసినప్పుడల్లా వర్షపునీరు గుంతల్లో నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని చెబుతున్నారు. ఇంటి పన్ను వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ కాలనీ అభివృద్ధిపై లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీరోడ్లు, అంతర్గత మురుగుకాలువ నిర్మాణాలను చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



సీమ్లానగర్‌కాలనీలో రోడ్డు దుస్థితి

## తల్లి పాలు బిడ్డకు శ్రేష్టం



తల్లి పాల ప్రాముఖ్యత ను వివరిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

తుర్కయాంజాల్, ఆగస్టు 8: తల్లి పాలే బిడ్డలకు ఎంతో శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్యాణి అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తుర్కయాంజాల్ లోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుశీల పాల్గొన్నారు.

## తల్లి, ఇద్దరు కూతుర్లు అదృశ్యం

ఆదిబట్ల, ఆగస్టు 8: తల్లితో పాటు ఇద్దరు కూతుర్లు అదృశ్యమైన ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రావిరాలలో గురువారం జరిగింది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రావిరాల గ్రామానికి చెందిన గువ్వ కొండలు తన భార్య గువ్వ రాములమ్మ, ఇద్దరు కూతుర్లతో కలిసి నివాసం ఉంటున్నాడు. గువ్వ కొండలు ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. భార్య రాములమ్మ లేబర్ పని చేస్తున్నది. మంగళవారం ఉదయం రాములమ్మ తన ఇద్దరు పిల్లలను వెంట బెట్టుకుని కిరాణా షాపునకు వెళ్లింది. తిరిగి రాకపోవడంతో తమ బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో కొండలు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరి

షాబాద్, ఆగస్టు 8: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని మక్తగూడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. షాబాద్ మండలంలోని మక్తగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు కృష్ణకు గురువారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కడ్తాల్ :** మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలకు చెందిన 42 మంది ఉపాధ్యాయులు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన 51 మంది ఉపాధ్యాయులు ఇటీవల బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్‌నాయక్, మండల నోడల్ అధికారి జంగయ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అరుణ, శ్రీనివాసులు, పీఆర్టీయూ జిల్లా, మండలాధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్, రాధాకృష్ణారెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్, తపస్ మండలాధ్యక్షుడు సంతోశ్, నాయకులు సుమ, రంజిత, మల్లయ్యగౌడ్, పద్మావతి, రజాక్, శంకర్ పాల్గొన్నారు.

## ఆరోగ్య దంతాలపై అవగాహన తప్పనిసరి




మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో దంతాల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హరిత

మొయినాబాద్, ఆగస్టు 8: మానవుడి ఆరోగ్యంలో భాగంగా దంతాల ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని బాలాజీ దంత వైద్య కళాశాల వైద్యురాలు హరిత అన్నారు. గురువారం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ లో డాక్టర్ క్రాంతి తో కలిసి పోలీసులకు దంతాల ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైనా ఆహారపదార్థం స్వీకరించినప్పుడు దంతాల మధ్య ఆహార ముక్కలు ఉండిపోయి అవి కుళ్లిపోయే అవకాశం ఉంటాయని అన్నారు. కాగా, తిన్న వెంటనే పళ్లను శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వలన మానవుని ఆరోగ్యానికి హాని చేయడంతో పాటు, పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్నడానికి కూడా అవకాశం ఉంటుందని చెప్పారు. కావున దంతాలను శుభ్రం చేసుకోవడానికి మార్కెట్‌లో ప్రస్తుతం కట్టెతో చేయబడిన బ్రష్‌లు కూడా అందుబాటులోకి వస్తున్నాయని, వాటిని వినియోగిస్తే ఆరోగ్యానికి మేలు చే స్తాయని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సల్మాన్ పర్వేజ్, నిఖిల్, జానీ జాస్పర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ భవన నిర్మాణ పనుల పరిశీలన

కడ్తాల్, ఆగస్టు 8: మండల కేంద్రంలో చేపట్టిన తహసీల్దార్ భవనం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గురువారం తహసీల్దార్ భవనం నిర్మాణ పనులను మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.18 కోట్లతో చేపట్టిన తహసీల్దార్ భవన నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. నిర్మాణ పనులు నాణ్యతగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు జహంగీర్‌అలీ, అభిలాష్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.



## సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం




సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల మెడికల్ అసోసియేషన్ సభ్యులు

ఆమనగల్లు, ఆగస్టు 8: ఆమనగల్లు పట్టణంలో నేర నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు, పునరుద్ధరణకు ఆమనగల్లు మండల మెడికల్ అసోసియేషన్ సభ్యులు గురువారం పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్‌కు రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ సభ్యులను సీఐ, ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు బికుమాండ్ల యాదయ్య, ఉప్పల రాములు, పాపిశెట్టి అరవింద్, రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.